క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు నారాయణరెడ్డి

రాజుపాళెం : ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి అభ్యర్థించారు. మండలంలోని వెలవలి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం చేశారు. కడప ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డికి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో సచివాలయాలు నిర్మించడంతో ప్రజలకు సేవలు మరింత సులభతరం అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, యూత్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు, లైన్లలో గల చెట్ల కొమ్మలను తొలగించు పనులను శనివారం చేపట్టనున్న కారణంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఎస్‌పీ డీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.కిరణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులందరు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని ఆయన కోరారు.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రొద్దుటూరు : ఎన్నికల పోలింగ్ రోజున పోటీ చేసే అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని డీఎస్పీ మురళీధర్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల పరిశీలకులు భానుదాస్ పాల్వే అధ్యక్షతన శుక్రవారం అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. తమకు అన్ని పార్టీలు సమానమేనని, స్వేచ్ఛాయుతంగా పోలింగ్ జరపడమే ముఖ్య ఉద్దేశమన్నారు. స్వతంత్ర అభ్యర్థులు వాహనాలకు అనుమతి తీసుకుని ఇతర పార్టీల అభ్యర్థులకు ఇచ్చినట్లయితే వాటిని సీజ్ చేస్తామన్నారు. సమావేశంలో ఈఆర్‌ఓ కౌసర్‌బాను, తహసీల్దార్ బీవీఎస్ విద్యాసాగర్, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

ఏజెంట్లపై కేసులు ఉంటే అనర్హులు

జమ్మలమడుగు : ఈ నెల 13వ తేదీన పోలింగ్ సందర్భంగా రాజకీయ పార్టీల తరఫున ఏజెంట్లుగా కూర్చుని వారిపై ఎటువంటి కేసులు ఉండకూడదని డీఎస్పీ యశ్వంత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయ సభా భవనంలో వివిధ పార్టీల ప్రతినిధులతో రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కేసులు ఉన్న వారు ఏజెంట్లుగా అనర్హులని పేర్కొన్నారు. ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలతోపాటు పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. శనివారం నుంచి సోమవారం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎక్కడ కూడా నలుగురు కంటే ఎక్కువ మంది కనిపించకూడదని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న ట్రైనీ ఐపీఎస్ అధికారులు, పోలీసులు

ప్రొద్దుటూరు క్రైం : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడమే పోలీసుల లక్ష్యమని వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్ తెలిపారు. కేంద్ర సాయుధ బలగాలు, ముగ్గురు ట్రైనీ ఐపీఎస్ అధికారులతో కలిసి శుక్రవారం పట్టణంలో పోలీసులు కవాతు నిర్వహించారు. రామేశ్వరం, మిట్టమడి వీధి, వరలక్ష్మి అపార్ట్‌మెంట్, గురవయ్యతోట, ఆర్ట్స్‌కాలేజీ రోడ్డు తదితర ప్రాంతాల్లో కవాతు జరిగింది. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హైమావతి, సిబ్బంది పాల్గొన్నారు.

శక్తి స్వధార్ హోం పరిశీలన

మైదుకూరు : మైదుకూరులో శక్తి స్వధార్ హోంను శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, కడప సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫకృద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్వధార్ హోంలోని వారితో ఆయన మాట్లాడారు. ఆహారం, మౌలిక వసుతల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోం రికార్డులను పరిశీలించారు.

ప్రజల మధ్యే ఉంటా.. సైనికుడినై పని చేస్తా

- నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పరిష్కరించా
- ఎటువంటి గొడవలు లేకుండా, ప్రశాంతంగా ఉండేలా చేశా
- మొదటి సారే 52 వేల ఓట్లతో గెలిపించిన ప్రజలను మరువలేను
- జమ్మలమడుగు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మూలె సుధీర్‌రెడ్డి

సాక్షి ఇంటర్వ్యూ

జమ్మలమడుగు: యువకుడు. వైద్య వృత్తిలో ఉంటూ ప్రజలకు సేవ చేసుకుంటూ ఉన్నాడు. అటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా 2019లో బరిలో నిలిచి 52 వేల భారీ మెజార్టీతో రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో నిలిచాడు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకుంటూ వచ్చారు. ప్రస్తుతం ఆ పథకాలతో పాటు తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటమే తన విజయ సోపానాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన 'సాక్షి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

సాక్షి: జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండోసారి పోటీ చేస్తున్నారు. మీ విజయ అవకాశాలు ఎలా ఉంటాయని అనుకుంటున్నారు?

ఎమ్మెల్యే: మొదటి సారిగా నేను ఎవరో తెలియదు. కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చాను. ఆయనపై ఉన్న అభిమానాన్ని ఇక్కడి ప్రజలు నాపై చూపి ఏకంగా 52 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు. 2019 నుంచి నేను ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నాను. కరోనా సమయంలో సైతం ప్రజలకు సాయం చేస్తూ, నిత్యం వైద్య సలహాలు ఇస్తూ వచ్చాను. ఆ తర్వాత 3 ఏళ్ల పాటు ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ.. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నాను. అక్కడికే అధికారులను పిలిపించి వారి సమస్యలు పరిష్కరించాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి అందేలా చేశాను. ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి చేశారు. కాబట్టి మంచి జరిగి ఉంటేనే ఓట్లు వేయాలని అడుగుతున్నా. ప్రజల నుంచి మంచి విశేష స్పందన వస్తోంది. సంక్షేమ పథకాలు, నేను చేసిన అభివృద్ధి గెలిపిస్తాయి. ఈసారి కూడా భారీ మెజార్టీ వస్తుంది.

సాక్షి : ప్రస్తుతం రాజకీయ ప్రత్యర్థులు బలమైన వారు, వారిని ఎదుర్కోవటానికి ఎటువంటి ప్రణాళికలు చేసుకున్నారు?

ఎమ్మెల్యే: నా రాజకీయ ప్రత్యర్థులు ఫ్యాక్షనిస్టులు. బలమైన వారు. కానీ 2019 ఎన్నికల తర్వాత వారు ప్రజల్లో కానీ, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో గానీ ఎక్కడా లేరు. కేవలం ఎన్నికల ఒక నెల ముందు మాత్రమే వచ్చి పోటీలో నిలబడ్డారు. వారికి ప్రజల వద్దకు వెళ్లి ఓటు అడిగే హక్కు కూడా లేదు. ఐదేళ్ల కాలంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆదినారాయణరెడ్డి ఏనాడూ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోలేదు. ఇప్పుడు కూడా ప్రజల వద్దకు వెళ్లి ఓటు వేయాలని అడగలేదు. ఇది అతని అహంకారానికి నిదర్శనం. ప్రజలే నా బలం. ప్రత్యర్థి ఎంత బలమైన వాడైనా సరే ప్రజల ముందు తల వంచక తప్పదు. ప్రజల వద్దకు వెళ్లి నియోజకవర్గంలోని ప్రతి గడపలో ఉన్న ఓటర్లను కలుస్తున్నాను. ఇప్పటికే మూడు సార్లు ప్రతి ఇంటిని కలిశాను. ఓటు అడుగుతున్నాను.

సాక్షి : మీ రాజకీయ ప్రవేశం ఎలా జరిగింది?

ఎమ్మెల్యే: నేను డాక్టర్‌గా వైద్య వృత్తిలో ఉంటూ ప్రజలకు సేవ చేసుకుంటున్నాను. అయితే అనుకోకుండా అప్పట్లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానించారు. అప్పటికే మా పెద్దనాన్న మైసూరారెడ్డి లీడర్‌గా ఉన్నారు. మా కుటుంబం కూడా రాజకీయాలలో ఉన్న వారమే. అనుకోకుండా 2016లో జమ్మలమడుగు నియోజకవర్గ బాధ్యతలు చేపట్టడం జరిగింది. ప్రజల ఆదరాభిమానంతో ఇంత వాడినయ్యాను.



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సాక్షి : జమ్మలమడుగు మండలంలో స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన చేయడంతోపాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. అక్కడ ఏమైనా పనులు చేశారా?

ఎమ్మెల్యే: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ 2019లో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తామని చెప్పడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం 2019 డిసెంబర్ 23న పైలాన్ ప్రారంభించాం. అయితే కరోనా రావడంతో ప్రపంచం అతలాకుతలం అయింది. దాదాపు రెండేళ్ల పాటు కరోనాతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆర్థిక వ్యవస్థ కుదేలైపోయింది. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జేఎస్‌డబ్ల్యూ యాజమాన్యంతో మాట్లాడి, వారిని స్టీల్ ప్లాంట్ పెట్టడానికి ఒప్పించారు. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు ముద్దనూరు కొత్తరోడ్డు నుంచి స్టీల్ ప్లాంట్ వరకు రోడ్డు విస్తరణ పనులతోపాటు, లోపల భూమి లెవలింగ్ చేశాం. సబ్‌స్టేషన్ నిర్మాణం పనులుజరిగాయి. భూమి కోల్పోయిన రైతులకు ఎకరానికి రూ.7.50 లక్షల పరిహారం ఇచ్చాం. మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే స్టీల్ ప్లాంట్ పనులు మరింత వేగవంతం అవుతాయి. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉండేలా చూస్తాం.

సాక్షి: మీరు రెండోసారి ఎమ్మెల్యేగా గెలిస్తే, నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి చేయాలని అనుకుంటున్నారు?

ఎమ్మెల్యే: మొదటి సారిగా ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నియోజకవర్గంలో ప్రధాన సమస్యలు గుర్తించాం. ముఖ్యంగా జమ్మలమడుగులోని భాగ్యనగర్ ప్రాంతంలో సరైన కాలువలు లేక నీరు రోడ్లపైన నిలిచేది. లక్ష్మీనగర్‌లో కూడా అలాంటి పరిస్థితులే ఉండేవి. ప్రస్తుతం ఆ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టాం. ఇప్పుడు అటువంటి సమస్య లేదు. రెండోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి నేను ఎమ్మెల్యేగా గెలిస్తే.. జమ్మలమడుగు పట్టణంలో ప్రజలకు ఆహ్లాద వాతావరణం కోసం పార్కు, గండికోట, మైలవరం ప్రాంతాలను పర్యాటకంగా తీర్చిదిద్దడం జరుగుతుంది. చారిత్రాత్మక గండికోట అభివృద్ధి చెందితే పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తాం.

సాక్షి: మీ ప్రచారం ఎలా సాగుతోంది?

ఎమ్మెల్యే: నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ప్రజల్లోనే ఉన్నాను. మార్నింగ్ వాక్, గడప గడపకు మన ప్రభుత్వం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల దగ్గరికి వెళ్లాను. ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటి వద్ద మంచి ఆదరణ లభించింది. సంక్షేమ పథకాలు నేరుగా అందుతుండటంతో.. ప్రజలు కూడా తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు.

సాక్షి : దేవగుడి గ్రామాల్లో ప్రతిపక్ష నాయకులు ఇప్పటికే బెదిరింపులకు పాల్పడుతున్నారు. మరి ఆ గ్రామాల్లో మీరు ఏజెంట్లను పెట్టగలుగుతారా?

ఎమ్మెల్యే: 2019కి ముందు జరిగిన ఎన్నికల్లో దేవగుడి గ్రామాల్లో పూర్తిగా రిగ్గింగ్ చేసుకుంటూ వన్‌సైడ్ చేసుకునే వారు. 2019లో జరిగిన ఎన్నికల్లో మేము ఏజెంట్లను నిలబెట్టాం. ప్రజలు మాకు తీర్పునిచ్చారు. ఈసారి కూడా దేవగుడి గ్రామంతో సహా అన్ని ప్రాంతాల్లో ఏజెంట్లను కూర్చోబెడుతాం. ఇప్పటికే ఈ గ్రామాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు కూడా చేశాం. కేంద్ర బలగాలను పెట్టాలని కోరడం జరిగింది. ఆ గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చేస్తాం. ప్రజలు ఎవరూ భయకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రచారం చేస్తున్నాం.

సాక్షి : వైఎస్సార్‌సీపీ కంటే టీడీపీ మేనిఫెస్టోలో ఎక్కువ హామీలు ఉన్నాయి. ఈ హామీలను ప్రజలు నమ్ముతారా?

ఎమ్మెల్యే: 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేనలు కలిసి 600 హామీలు ఇచ్చాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు మరిచి చెత్త బుట్టలో వేశారు. రైతులు, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేయలేదు. ఆడబిడ్డ పుడితే రూ.25 వేలు ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా నయాపైసలు జమ చేయలేదు. కనీసం ఐదు శాతం కూడా హామీలు అమలు చేయలేదు. మళ్లీ ఇప్పుడు టీడీపీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోను ప్రజలు ఎవరూ విశ్వసించడం లేదు. ఎందుకంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రం అప్పుల పాలు అవుతుందని, మరో శ్రీలంక అవుతుందని టీడీపీ ,జనసేన నాయకులతోపాటు పచ్చ పత్రికలు సైతం ప్రచారం చేశాయి. మరి లక్షా 60 వేల కోట్ల బడ్జెట్‌తో పథకాలు ఎలా అమలు చేయగల్గుతారని ప్రజలతోపాటు మేధావులు సైతం నమ్మడం లేదు. ఈ పథకాలు అమలు సాధ్యం కాదని, వారి మేనిఫెస్టోపైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బొమ్మను సైతం వేయవద్దు అని చెప్పినారంటే ఇప్పటికే ప్రజలకు పూర్తిగా తెలిసిపోయింది.

జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు లబ్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : జగనన్న ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. దొరసానిపల్లెలోని శేగిరెడ్డి కాటిరెడ్డి కల్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం డ్వాక్రా మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో బడుగు, బలహీన వర్గాల వారికి పూర్తి న్యాయం జరిగిందన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించారన్నారు. గతంలో చంద్రబాబు హామీ ఇచ్చినా రుణాలు మాఫీ చేయలేదన్నారు. జగనన్న రైతులందరికీ రైతు భరోసా ద్వారా ఆర్థిక సాయం అందించారని పేర్కొన్నారు. తాను వ్యక్తిగతంగా మానవతా హృదయంతో ఎంతో మందికి విద్య, వైద్యం కోసం ఆర్థిక సాయం అందించానన్నారు. జగనన్న సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి, తాను చేసిన సాయం ద్వారా విజయం సాధిస్తానన్నారు. దొరసానిపల్లె గ్రామ పంచాయతీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఆపద అని ఏ సమయంలో తన వద్దకు వచ్చినా స్పందించి సాయం అందిస్తున్నానన్నారు. గడిచిన ఐదేళ్లలో గ్రామ పంచాయతీ పూర్తిగా అభివృద్ధి చెందిదనని చెప్పారు. పంచాయతీ ప్రజలంతా ఏకపక్షంగా ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో రాచమల్లు రమాదేవి, రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, రాచమల్లు రాఘవేంద్రారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో దొరసానిపల్లె సర్పచ్ అరవ ఈశ్వరమ్మ, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ జేష్టాది శారద, ఎంపీటీసీ మేరి పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న డ్వాక్రా సంఘాల మహిళలు

నేను గెలిస్తేనే అభివృద్ధి కొనసాగింపు

- వరద గెలిస్తే పనులు ఆపేస్తారు
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : తాను గెలిస్తేనే అభివృద్ధి కొనసాగుతుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి గెలిస్తే.. ప్రగతి పనులు ఆపేయవచ్చని పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రాచమల్లు తన సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, సోదరుడి కుమారుడు రాఘవేంద్రారెడ్డితో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అండగా పార్టీ జెండా, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారని అన్నారు. వరద వెంట తిరుగుతున్నది ఆయనకు అప్పులిచ్చిన వారు, అసూయపరులు అని పేర్కొన్నారు. నిన్నటి వరకు వరదకు టికెట్ రాకుండా ప్రయత్నించిన ఈవీ సుధాకర్‌రెడ్డి, ముక్తియార్ నేడు మాట్లాడుతున్న మాటలు చూసి నవ్వుకుంటున్నారన్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఈవీ సుధాకర్‌రెడ్డిని ఏవిధంగా బెదిరించింది ప్రజలందరికీ తెలుసునన్నారు. ముక్తియార్‌ను మున్సిపల్ చైర్మన్ కానివ్వకుండా.. ఆదినారాయణరెడ్డి సహకారంతో ఏవిధంగా అడ్డుకున్నారో అందరికీ తెలుసునని తెలిపారు. వరదకు టికెట్ ఇస్తే 70 వేల ఓట్లతో ఓడిపోతాడని చెప్పిన మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి రాజకీయ ప్రయోజనాల కోసం చివరి నిమిషంలో మారిపోయారన్నారు. సీసీ హబ్ రాజేశ్వరరెడ్డికి సైతం వరద అల్లుడు రామచంద్రారెడ్డి బాకీ ఉన్నారని, ఆ డబ్బు కోసమే ఆయన వైపు ప్రచారం చేస్తున్నారన్నారు. టీడీపీ అభ్యర్థిగా ఉన్న వరద గతంలో ఆ పార్టీ ప్రొద్దుటూరుకు ఏమి చేసిందో చెప్పడం లేదని, భవిష్యత్తులో ఏమి చేస్తారో ప్రజలకు వివరించడం లేదన్నారు. కేవలం తనను విమర్శిస్తూ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. పార్టీ జెండా, సంక్షేమ పథకాలతోపాటు తాను చేసిన వ్యక్తిగత సాయం తన విజయానికి అండగా ఉంటాయన్నారు. ఓటర్లందరూ జాగ్రత్తగా ఆలోచించి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని కోరారు. రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎమ్మెల్యే చేశారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతోపాటు శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పారన్నారు. పొరపాటున వరదరాజులరెడ్డిని గెలిపిస్తే రాచమల్లు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మధ్యలో ఆగిపోయే అవకాశం ఉందన్నారు. తమకు మంచి పేరు వస్తుందని పొరపాటున కూడా ఆయన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయరన్నారు. కూరగాయల మార్కెట్, పెన్నాపై బ్రిడ్జి నిర్మాణం, ఆర్టీసీ బస్టాండ్, ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణం, పైపులైన్, డ్రైనేజీ కాలువల నిర్మాణం ఇలా అన్ని అభివృద్ధి పనులు మధ్యలో ఉన్నాయన్నారు. రూ.150 కోట్లతో తాగునీటి పథకం పూర్తి చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని ఎమ్మెల్యే చూపారన్నారు. జగనన్న కాలనీల్లో 24 వేల ఇళ్లను నిర్మిస్తున్నారని, రాచమల్లు కాకుండా మరొకరు అయితే ఈ ఇళ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. అభివృద్ధి ఆగిపోకుండా ముందుకు సాగాలంటే మరోమారు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన



మాట్లాడుతున్న తహసీల్దార్ సౌజన్యలక్ష్మీ

ఎర్రగుంట్ల : ఈ నెల 13వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలను కల్పించినట్లు ఎర్రగుంట్ల తహసీల్దార్ సౌజన్యలక్ష్మీ తెలిపారు. శుక్రవారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో మొత్తం 79 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో ఎర్రగుంట్ల పట్టణంలో 27 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి కావాల్సిన సదుపాయాలతో పాటు ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు కూడా ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.



పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేస్తున్న వీఆర్‌ఓ

ప్రజా ప్రభుత్వం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

ఎర్రగుంట్ల : ప్రజా ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తుమ్మలపల్లిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దామన్నారు. తర్వాత గ్రామంలోని కొన్ని కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి ప్రచారం

ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి తుమ్మలపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమె ముందుగా శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, తుమ్మపల్లి గ్రామ సర్పంచ్ తులశమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు అమరావతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీపీపీ, కలమల్లలో రోడ్ షో

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన ప్రగతి పథంలో సాగిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. ఆర్టీపీపీ, కలమల్ల గ్రామంలో పార్టీ నాయకులతో కలసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీపీపీలో పని చేస్తున్న ఉద్యోగులకు తాను అండగా, అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

కూటమి కుట్రలు తిప్పకొట్టండి

కొండాపురం : బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి కుట్రలను తిప్ప కొట్టాలని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గండ్లూరు, ఓబన్నపేట, సీతాపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, కనీస వేతనాల సలహా కమిటీ చైర్మన్ ఒంటెద్దు రఘునాథరెడ్డి, గిరిధర్‌రెడ్డి, శివారెడ్డి, మండల నాయకుడు చింతరాజారెడ్డి, నారాయణరెడ్డి, సర్పంచ్ గోపినాథ్, రెడ్డి ప్రతాప్‌రెడ్డి, బాలనాగిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, వెంకటరామిరెడ్డి, అల్లం సత్యం పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని వై.కోడూరు గ్రామంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, హనుమనుగుత్తి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షులు మల్లు వెంకటమోహన్‌రెడ్డి, హనుమనుగుత్తి సర్పంచ్ సుబ్బమ్మ, హనుమనుగుత్తి ఎంపీటీసీ సభ్యురాలు సుజనాదేవితోపాటు రెండు గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

ముద్దనూరు : ఈ నెల 13న జరిగే సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి కోరారు. ముద్దనూరులో ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఇంద్రాణి, మాజీ సర్పంచ్ నాగమల్లమ్మ, పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు వరదారెడ్డి, గుర్రప్ప, డాక్టర్ నవజ్యోత్‌రెడ్డి, సుమంత్, రమేష్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

జమ్మలమడుగు : పట్టణంలోని పలు ప్రాంతాలలో డాక్టర్ ఆగస్టీన్ రాజు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఎర్రగుంట్ల : తుమ్మలపల్లెలో ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన గ్రామస్తులు



ఎర్రగుంట్ల : తుమ్మలపల్లెలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి



కొండాపురం: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి







జమ్మలమడుగు : ఓట్లు అభ్యర్థిస్తున్న డాక్టర్ ఆగస్టీన్ రాజు, ముద్దనూరు : కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, ఎర్రగుంట్ల : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎం.హర్షవర్ధన్‌రెడ్డి

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గోపవరం : మండలంలోని చెన్నవరం, శ్రీనివాసపురం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపీఎస్‌పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుళాయప్ప, ఏఈ చిన్నయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కె.వి. విద్యుత్ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ల మెయింటినెన్స్‌లో భాగంగా ఈ అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

శక్తి స్వధార్ హోం పరిశీలన

మైదుకూరు : మైదుకూరులో శక్తి స్వధార్ హోంను శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, కడప సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫకృద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్వధార్ హోంలోని వారితో ఆయన మాట్లాడారు. ఆహారం, మౌలిక వసుతల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోం రికార్డులను పరిశీలించారు.

పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రొద్దుటూరు క్రైం : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడమే పోలీసుల లక్ష్యమని వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్ తెలిపారు. కేంద్ర సాయుధ బలగాలు, ముగ్గురు ట్రైనీ ఐపీఎస్ అధికారులతో కలిసి శుక్రవారం పట్టణంలో పోలీసులు కవాతు నిర్వహించారు. రామేశ్వరం, మిట్టమడి వీధి, గురవయ్యతోటలో కవాతు జరిగింది. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసులు కోరారు.



నేలటూరు గ్రామంలో నిర్మించిన కాజ్‌వే, రోడ్డు

దువ్వూరు ప్రగతి.. జనం సంతృప్తి

- కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
- ప్రతిగ్రామానికి నూతన హంగులు
- ప్రజలకు స్థానికంగానే మెరుగైన సేవలు

దువ్వూరు : దువ్వూరు మండలం ఏళ్లతరబడి అభివృద్ధికి దూరంగా ఉండేది. గత ఐదేళ్లలో మండలం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది. ఇందు కోసం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారు. గతంలో ఏ చిన్న పని కావాలన్నా.. మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. కుల, ఆదాయ, వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలకోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగాల్సి వచ్చేంది. ఇప్పుడు ఇంటి ముంగిటే ప్రజలు అన్ని సమస్యలను పరిష్కరించుకుంటున్నారు.

ఇంటి వద్దకే సేవలు

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 2,000 కుటుంబాలకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసింది. దీంతో స్థానికులు మండల కేంద్రాలకు వెళ్లకుండా సచివాలయంలోనే అన్ని రకాల సేవలను పరిష్కరించుకుంటున్నారు. మండల వ్యాప్తంగా 15 గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఒక్కో సచివాలయ భవనాన్ని రూ.43.60 లక్షలతో నిర్మించారు. మండలంలో మొత్తం 5 సచివాలయాలను రూ.6.54 కోట్లతో నిర్మించారు. ప్రతి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయి. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు, భూ సమస్యలతో పాటు ఇతర సమస్యలను సచివాలయంలోనే పరిష్కరించుకునేలా అన్ని శాఖలకు సంబంధించిన అధికారులను నియమించారు.

రైతు భరోసా కేంద్రాలతో రైతులకు లబ్ధి

మండలంలో 15 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో రైతు భరోసా కేంద్రాన్ని రూ.23.94 లక్షల చొప్పున మొత్తం 15 రైతు భరోసా కేంద్రాలను రూ.3.60 కోట్లతో నిర్మించారు. రైతు భరోసా కేంద్రంలో ఒక అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను నియమించారు. రైతులకు అందుబాటులో ఉంటూ పలు సలహాలు, సూచనలు అందిస్తున్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

ప్రభుత్వ ప్రజారోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది. మండలంలో 10 వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లినిక్‌లను ఏర్పాటు చేశారు. ఒక్కో హెల్త్ క్లినిక్ భవనాన్ని రూ.20.80 లక్షలతో నిర్మించారు. మండలంలో 10 వైఎస్సార్ విలేజ్ హెల్త్ కినిక్‌లను రూ.2.80 కోట్లతో నిర్మించారు. 40 రకాల వైద్య సేవలు వైఎస్సార్‌హెల్త్ కినిక్ ద్వారా వైద్య సిబ్బంది వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రతి వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో ఇద్దరు ఏఎన్ఎంలు, ఇద్దరు సహాయకులు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. చింతకుంట గ్రామంలో రూ.2.50 కోట్లతో పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌ను నిర్మిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

మనబడి నాడు–నేడు కార్యక్రమం కింద మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టింది. అరకొర వసతులతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు కార్పొరేట్ పాఠశాలలు దీటుగా సర్వాంగ సుందరంగా ఉన్నాయి. మండలంలో రెండు దశల్లో 52 ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం రూ.22 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో ఆ పాఠశాలల భవనాలను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించారు. పుల్లారెడ్డిపేటలో బీసీ బాయ్స్ హాస్టల్‌ను రూ.25 లక్షలతో నిర్మించారు. జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద లాంటి పథకాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగింది.



మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల భవనం



ఆధునిక హంగులతో విద్యార్థులకు విద్యాబోధన

దువ్వూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రూ.కోటితో మరమ్మతులు చేసి ఆధునీకరించారు.

రోడ్లు ప్రగతికి మెట్లు

గ్రామాల్లో ఎన్నో ఏళ్ల నుంచి సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడేవారు. మండల కేంద్రం దువ్వూరుకు వెళ్లాలంటే చుట్టు పక్కల గ్రామాల ప్రజలు చుట్టు తిరిగి రావాల్సి వచ్చేంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.3.50 కోట్లతో దువ్వూరు – ప్రొద్దుటూరు రోడ్డును నిర్మించారు. చింతకుంట – చీపాడు మధ్య 5 కిలోమీటర్ల రోడ్డును రూ.2.50 కోట్లతో, జిల్లెల్ల – పెద్దబాకరాపురం రోడ్డును రూ.35లక్షలతో నిర్మించారు. మండలంలో 40 కిలోమీటర్ల సీసీ రోడ్లు రూ.30 కోట్లతో నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు. కేసీ కెనాల్ ఆయకట్టుకు ఆధునీకరణ కింద ఆయకట్టు రోడ్లను రూ.3 కోట్లతో నిర్మించారు.



చింతకుంట గ్రామ సచివాలయం-2



కృష్ణంపల్లె గ్రామంలో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్



దువ్వూరు తహసీల్దార్ కార్యాలయం



దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

అట్లూరు : ప్రశాంత ఎన్నికల ప్రతిఒక్కరూ సహకరించాలని బద్వేలు రూరల్ సీఐ విక్రమసింహ, స్థానిక ఎస్ఐ కేసీ.రాజు కోరారు. అట్లూరు పోలీస్‌స్టేషన్ ఆవరణంలో శుక్రవారం వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బి.కోడూరు : సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీసుల లక్ష్యమని బి.కోడూరు ఎస్ఐ జయరాముడు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలైన మేకవారిపల్లె, అంకనగొడుగునూరు, ఎం.నరసింహాపురం, పెద్దుళ్లపల్లె గ్రామాల్లో ఏఆర్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో భరోసా కల్పించేందుకు కవాతు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ విక్రమసింహ

ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

కలసపాడు : ప్రతిఒక్కరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలసపాడు ఎస్ఐ నాగమురళి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేదీ సాయంత్రం నుంచి 14వ తేదీ ఉదయం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నేటి సాయంత్రంతో ప్రచారానికి స్వస్తి

మైదుకూరు : నియోజకవర్గంలో శనివారం సాయంత్రం 6 గంటలకు రాజకీయ పార్టీల నాయకులు ప్రచారాన్ని ముగించాలని ఎన్నికల అబ్జర్వర్ భానుదాస్ పాల్వే అన్నారు. శుక్రవారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 13వ తేదీ పోలింగ్ ముగింపునకు ముందు 48 గంటల పాటు ప్రచారం నిర్వహించరాదని పేర్కొన్నారు. అదే విధంగా నియోజకవర్గమంతటా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఆదివారం పోలింగ్ సామాగ్రిని ఎన్నికల అధికారులు, సిబ్బందికి పంపిణీ చేస్తామని చెప్పారు.

పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత

నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయనున్నట్టు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.చంద్రమోహన్ తెలిపారు. నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలకు 206 లోకేషన్లు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. 13వ తేదీ ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహిస్తామన్నారు. దీని వల్ల ఈవీఎంల నిర్వహణపై పోలింగ్ అధికారులు, సిబ్బందికి నమ్మకం, భరోసా కలుగుతాయని అన్నారు. పోలింగ్‌లో స్వేచ్ఛగా ప్రలోభాలకు గురికాకుండా పాల్గొనే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించామని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, కొన్నింటి వద్ద వీడియో గ్రాఫర్స్‌తో పర్యవేక్షిస్తామని చెప్పారు. కొన్ని పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేశాయని, అలాంటి కేంద్రాల్లో లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఆ కేంద్రాలను మైక్రో అబ్జర్వర్లు పరిశీలిస్తుంటారని తెలిపారు.



మాట్లాడుతున్న ఎన్నికల అబ్జర్వర్ భానుదాస్ పాల్వే

ఉజ్వల భవితకు పాలిటెక్నిక్ విద్య

మైదుకూరు : విద్యార్థుల ఉజ్వల భవితకు పాలిటెక్నిక్ బాటలు వేస్తోందని, పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి.గురుమూర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో పాలిసెట్-24కు ఉచిత శిక్షణ తీసుకున్న విద్యార్థులలో 80 శాతం ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు 2024–25 విద్యా సంవత్సరానికి ఆరు ఇంజనీరింగ్ బ్రాంచ్‌లకు (కంప్యూటర్, ఐటీ, ఈఈఈ, సివిల్, మెకానికల్, కెమికల్, మెటలర్జికల్) ఆల్ ఇండియా టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు ఆమోదం తెలిపారని చెప్పారు. తమ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, మూడు సంవత్సరాలు డిప్లొమా పూర్తి అయిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.

అభివృద్ధి చేశాం.. మరోసారి ఆశీర్వదించండి

బద్వేలు అర్బన్ : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గడప గడపకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులోని అశోక్‌నగర్–1, 2, 3 వీధులు, దూదేకులవీధిలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, 20వ వార్డులోని భాకరాపేటలో ఎమ్మెల్సీ ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మి టీడీపీకి ఓటు వేస్తే జగనన్న ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నింటికి ముంగిపు పలుకుతారని అన్నారు. చంద్రబాబుకు పేదలకు లబ్ధి చేకూర్చడం ఇష్టం లేదని, అందుకే ఇంటింటికి పెన్షన్లు అందకుండా అడ్డుకున్నారని, అలాగే వైఎస్సార్ ఆసరా, విద్యా దీవెన, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ చేయూత, రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ పథకాల నగదు బదిలీని కూడా అడ్డుకున్నారని తెలిపారు. విద్య, వైద్య రంగంతో పాటు మహిళా, రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ సాయికృష్ణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కేశవరెడ్డి కె.సి.సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు మిట్టాకరుణాకర్, వెంకటేశ్వర్లు, ఖాజా, సిద్దిక్, రెహమాన్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కె.వి.సుబ్బారావు, పద్మనాభయ్య, ఎస్.వి.సుబ్బారావు, సురేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

అన్ని వర్గాల సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని వీరప్పల్లి పంచాయతీలోని సిద్దుగారిపల్లె, మల్లంపేట గ్రామాల్లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, పోలిరెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఇన్‌చార్జిలు శంకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



బద్వేలు అర్బన్ : అశోక్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

తల్లి గెలుపు కోసం తనయ ప్రచారం

బద్వేలు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతోంది. ఈ క్రమంలో డాక్టర్ సుధ గెలుపు కోసం ఆమె తనయురాలు డాక్టర్ హేమంత తల్లి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో అడుగుపెట్టారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి, తన తల్లి అయిన డాక్టర్ సుధలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశచరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి నాడు–నేడు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణ, విలేజ్ హెల్త్‌క్లినిక్, అర్బన్ హెల్త్‌సెంటర్ల నిర్మాణం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ విధానాలతో పేదల చెంతకే వైద్యసేవలు తీసుకువచ్చారని కొనియాడారు.

జగనన్న పాలనలోనే పేదల అభ్యున్నతి

కలసపాడు : జగనన్న పాలనలోనే పేదల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని రాజుపాలెం, మల్లువారిపల్లె గ్రామాల్లో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పోకల మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, కడప ఎంపీగా వైఎస్‌అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా ఇంటింటికి జగనన్న సంక్షేమ పథకాలు అందించారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. చంద్రబాబు బూటకపు హామీలను నమ్మవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పోకల రామకృష్ణారెడ్డి, జి.పెద్దిరెడ్డి, బి.బాలఅంకిరెడ్డి, కామిశెట్టి సుదర్శన్, రమేష్ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

చాపాడు : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా శెట్టిపల్లె రఘురామిరెడ్డిని గెలిపించాలని ఆయన మనవడు శెట్టిపల్లె సాకేత్‌రెడ్డి కోరారు. చాపాడు మండలంలోని సిద్దారెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలను ప్రజలకు పంచి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. అలాగే మండలంలోని చాపాడు, అల్లాడుపల్లె, విజయనగరం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



బద్వేలులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ కుమార్తె డాక్టర్ హేమంత



ప్రచారంలో మాట్లాడుతున్న నల్లేరు విశ్వనాథరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేలు అర్బన్ : సిద్దుగారిపల్లెలో ప్రచారం చేస్తున్న ఆదిత్యరెడ్డి



చాపాడు: సిద్ధారెడ్డిపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న శెట్టిపల్లె సాకేత్‌రెడ్డి

వలసల హోరు.. వైఎస్సార్‌సీపీ జోరు

పోరుమామిళ్ల : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నుంచి వలసల జోరు కొనసాగుతోంది. కవలకుంట్ల హరిజనవాడకు చెందిన 15 కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్సీ గోవిందరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. మండల ఉపాధ్యక్షుడు రాజశేఖర్, చిలుకూరి పీరయ్య, నారాయణ ఆధ్వర్యంలో టీడీపీ నుంచి మాదన పెద్ద బాలసుబ్బయ్య, పెద్దసుబ్బయ్య, చాటకొండు రామకృష్ణ తదితరులతో పాటు 15 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అవినీతి లేని పాలన, గడప గడపకు సంక్షేమం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దేవసాని ఆదిత్యారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన చియ్యపాడు దళితులు

చాపాడు: గ్రామంలో రామాలయ నిర్మాణానికి విరాళం ఇస్తామని ప్రలోభాలు పెట్టి టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ తమను పార్టీలో చేర్చుకున్నారని.. ప్రలోభాలు పెట్టారే తప్ప పని చేయలేదని.. దీంతో తిరిగి తమ పార్టీ వైఎస్సార్‌సీపీలోకి తిరిగి చేరామని చియ్యపాడు దళితులు తెలిపారు. మండలంలోని చియ్యపాడు గ్రామ దళితవాడలో శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పీవీ రమణారెడ్డి సమక్షంలో తప్పెట వెంకటశివ, ఎల్.వెంకటసుబ్బయ్య, టి.చలపతి, బి.సురేంద్ర, లక్ష్మయ్య, టి.ఓబులేసు, ఎల్.సునీల్, ఆర్, మాధవ్, టి.సత్యతో పాటు పలువురు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు.

రామాలయానికి విరాళం

చియ్యపాడు దళితవాడలో రామాలయ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కాత్యాయని కన్‌స్ట్రక్షన్ ఎండీ పీవీ రమణారెడ్డి స్థానిక దళితులకు శుక్రవారం రూ.5 లక్షలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా పీవీ రమణారెడ్డి మాట్లాడుతూ.. గతంలో రామాలయ నిర్మాణానికి రూ.1.50లక్షల ఆర్థిక సాయం చేస్తానని చెప్పానని, ఆలయ నిర్మాణానికి మరింత డబ్బులు అవసరం కావటంతో మరో రూ.3.50లక్షలను కలిపి రూ.5లక్షలు చెక్కు అందించానన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల పర్వం

బ్రహ్మంగారిమఠం : టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో వలస పర్వం కొనసాగుతుంది. శుక్రవారం మండల కేంద్రమైన బి.మఠంలో ప్రభుత నగర్ నుంచి పసుపలేటి వెంకటేశ్ ఆధ్వర్యంలో 30 ఎస్సీ కుటుంబాలు పార్టీలో చేరాయి. పోలేరమ్మ దగ్గర ఉన్న బుడగ జంగాలు 40 కుటుంబాల వారు నాగరాజు, రమేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్ కడువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమాపతి, భాస్కర్‌రెడ్డి, ఎల్లటూరి శివారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచి సుదర్శన్ రెడ్డి, బిఎస్. నారాయణరెడ్డి, లక్ష్మినరసయ్య గౌడు, పాల రామిరెడ్డి, సిద్దారెడ్డి, జోగయ్య, నాగార్జుననాయుడు, ఆంజనేయులు, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.



పీవీ రమణారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ వర్గీయులు